# మరింత అభివృద్ధి చేస్తాం.. మరోసారి అవకాశం ఇవ్వండి

**మంత్రి పొంగులేటి ఆశీస్సులతో డివిజన్‌ను అభివృద్ధి చేస్తా**

**గతంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలంటున్న మోరే రూప రమేష్**












**తొలిసమయం, కొత్తగూడెం, జనవరి 23:**
ప్రజలకు సేవ చేయాలనే తాము రాజకీయల్లోకి వచ్చామని, 9 వార్డు కౌన్సిలర్ గా తమ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఆలోచించి మరోసారి అవకాశం ఇవ్వాలని, కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 17 డివిజన్ అభివృద్దే లక్ష్యంగా ముందుకుసాగుతున్న తమను ప్రజలు మరోసారి ఎన్నికల్లో గెలిపిస్తే ఈ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా మారుస్తామని మాజీ కౌన్సిలర్ మోరె రూప రమేష్ అన్నారు. గతంలో తాము చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులోను దొరకదన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మన ఊరు మనబడి లో భాగంగా 9 వార్డు (ప్రస్తుతం 17వ డివిజన్) లోని హైస్కూల్ కు 78 లక్షలు, జిపి స్కూల్ కి 48 లక్షలు సాంక్షన్ చేయించి అభివృద్ధి పనులు, 8 కోట్లు వెచ్చించి ఎనిమిది లక్షల లీటర్ల సామర్థ్యం గల జల్ యోజన వాటర్ ట్యాంక్ నిర్మాణం, దాదాపు కోటి రూపాయలు వెచ్చించి సాధనా గ్రౌండ్ ను అద్భుతంగా తీర్చిదిద్దడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని పంజాబ్ గడ్డలోని తొమ్మిదో వార్డుకు చెందిన ఆరు వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణం, రాజీవ్ కాలనీ, ఇందిరా కాలనీలో నూతన సిసి రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు, సింగరేణి వారితో చర్చించి తొమ్మిదో వార్డులో సిఎస్సార్ నిధులతో జండాల చెట్ల లైన్లో సీసీ రోడ్డు, గణేష్ చమన్ నందు వాటర్ ప్లాంట్, ఓపెన్ జిమ్ నిర్మించినట్టు వివరించారు.వంగ రాజేశ్వరరావు కాలనీలో మినీ పార్క్ నిర్మాణంతో పాటుగా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఆ పార్కులో మాజీ కౌన్సిలర్ మోరే రూప సొంత ఖర్చులతో దాదాపు లక్ష వెచ్చించి పోచమ్మ గుడి నిర్మాణంతో పాటుగా పార్కు, గుడి, కాలనీకి ఉపయోగపడే విధంగా బోర్ వేయించినట్టు తెలిపారు. ఆ పార్కులో కొమరమ్మ అనే వృద్ధ మహిళలకు ప్రతినెల 6000 జీతం వచ్చే విధంగా ఉద్యోగం కల్పించడం జరిగిందన్నారు. గవర్నమెంట్ హై స్కూల్లో కరోనా సమయంలో ఎస్సెస్సీ 1977 బ్యాచ్ వాళ్ళతో కలిసి దాదాపు రెండు లక్షల 50 వేలు వెచ్చించి 20×30 డయాస్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపుగా 9 వ వార్డు మొత్తంలో 36 కరెంటు స్తంభాలు ఏర్పాటు, సాధన గ్రౌండ్ లో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణం, గత 15 సంవత్సరాలుగా తొమ్మిదో వార్డు నందు నాగయ్య గడ్డ అక్క చెల్లెలను ప్రోత్సహించే విధంగా వారికి గౌరవాన్ని ఇస్తూ మహిళా దినోత్సవం, బతుకమ్మ ఉత్సవాలు, సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి మాజీ కౌన్సిలర్ మోరె రూప సొంత ఖర్చులతో వారికి బహుమతులను ఇవ్వడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా నాగయ్య గడ్డలోని పేద కుటుంబాల్లో ఎటువంటి శుభకార్యం జరిగిన వారికి 50 కేజీలు 100 కేజీలు బియ్యం తమ వంతు సహాయంగా సొంత ఖర్చులతో ఇవ్వడం జరిగిందన్నారు. 9వ వార్డులోని అందరివాడిలో చదువుతున్న చిన్నపిల్లలను ప్రోత్సహించే విధంగా దాదాపు 40 చిన్నపిల్లలకు కుర్చీలు తమ సొంత ఖర్చులతో ఏర్పాటు, ఎన్నో సంవత్సరాలుగా డ్వాక్రా రుణం తీర్చుకొని రెండు రూపాయల వడ్డీ కడుతున్న మహిళలకు గ్రూపు సభ్యులకు అందరితొ చర్చించి అందరిని ఒప్పించి అధిక భారంగా ఉన్న రెండు రూపాయల వడ్డీని ఒక్క రూపాయిగా చేసి డ్వాక్రా కుటుంబాలకు వడ్డీ భారాన్ని తగ్గించడం జరిగిందని తెలిపారు. పదో తరగతి ఫెయిలై చదువుకునే స్థలం లేక ఆటో డ్రైవర్లుగా పనిచేస్తున్న పిల్లలకు మారుతి డ్రైవింగ్ స్కూల్ కు పంపించి ఐదువేల రూపాయలు సొంత డబ్బులు కట్టి డ్రైవింగ్ నేర్చుకున్న తర్వాత లైసెన్స్ కు 5000 కట్టి వారికి జీవనోపాధి కల్పించినట్టు తెలిపారు. రాజీవ్ కాలనీలో మంచినీటి కష్టాలను గుర్తించి సొంత ఖర్చులతో సింగరేణి పైప్ లైన్ ఏర్పాటు, టేకుల వారి వీధిలో సొంత ఖర్చులతో రెండు పబ్లిక్ టాప్ ల ఏర్పాటు, వంగ రాజేశ్వరరావు కాలనీలో సొంత ఖర్చులతో రెండు పబ్లిక్ ట్యాప్ లు ఏర్పాటు, ఇందిరా కాలనీలో నీటి అవసరాలను గుర్తించి దాదాపు 4 లక్షల 80 వేల రూపాయలతో మున్సిపాలిటీ ద్వారా వెచ్చించి బోర్ నిర్మాణం, హైస్కూల్లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిధుల నుండి రోబోటిక్ అండ్ సైన్స్ టెక్నాలజీ క్లాసుల కోసం 6 లక్షల 50 వేల రూపాయల మంజూరు, సాధన గ్రౌండ్ లో 6 లక్షల 50 వేల రూపాయలు వెచ్చించి క్రికెట్ నెట్ ప్రాక్టీస్ చేసుకునే విధంగా క్రీడాకారులకు అనుకూలంగా వేయించడం జరుగుతుంది , సాధన గ్రౌండు నందు మున్సిపాలిటీ వారిచే 6లక్షల రూపాయలు వెచ్చించి ఓపెన్ జిమ్ ఏర్పాటు, వార్డుకు చెందిన యువతి యువకులు పోలీస్ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న సమయంలో వారికి అవసరమైన స్పోర్ట్స్ కిట్లు , ట్రాక్ సూట్లు, డ్రైఫ్రూట్స్ సొంత ఖర్చులతో ఇవ్వడం జరిగిందన్నారు. సాధన గ్రౌండ్ లో అండర్ 16 డిస్టిక్ అథ్లెటిక్స్ నిర్వహించుటలో స్పోర్ట్స్ అథారిటీ వారిని మరియు క్రీడాకారులను ఆకర్షించే విధంగా తమ సొంత ఖర్చులతో అండర్ 16 అట్లాటిక్స్ స్పోర్ట్స్ మేనేజర్ నేతృత్వంలో నిర్వహణ, కరోనా సమయంలో అత్యంత పేద వారికి దాదాపు 40 రోజులకు సరిపోయే విధంగా నిత్యావసర సరుకుల పంపిణి, వార్డులోని కిన్నెరసాని ట్యాంక్ స్థలంలో నర్సరీ నిర్వహించి మన వార్డు మహిళలకు పని ఇచ్చి మున్సిపాలిటీ వారు ఆంధ్ర నుండి 280 రూపాయలకు ఒక మొక్క చొప్పున తీసుకురావడం గుర్తించి మన నర్సరీ ద్వారా పండించిన మొక్కలను కేవలం 10 రూపాయిలకు మాత్రమే 76 వేల మొక్కలు ఇవ్వడం జరిగింది తద్వారా కొత్తగూడం మున్సిపాలిటీకి లక్షల రూపాయలు లాభంతో పాటుగా వార్డు ప్రజలకు ఉద్యోగ ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. తమ సొంత ఖర్చులతో మెడికల్ క్యాంపు నిర్వహించి థైరాయిడ్ షుగర్ బిపి క్యాన్సర్ పరీక్షలు చేయించడం జరిగిందని వివరించారు. తమను నమ్మి తమపై విశ్వాసంతో గతంలో ఎంపీగా ఉన్న ప్రస్తుత రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ వార్డులో విస్తృత ప్రచారం చేసి తమను గెలిపించారని, అదేవిధంగా కొత్తగూడెం కార్పొరేషన్ ఆయన సందర్భంగా అప్పటి 9వ వార్డు నేడు 17వ డివిజన్ గా అవతరించిన సందర్భంలో తమపై నమ్మకంతో మరొక్కసారి కార్పొరేటర్ గా ఆశీర్వదించి గెలిపిస్తే మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్తామని మోరే రూప రమేష్ కుమార్ కోరారు.

# మానుకోటలో ఘనంగా జాతీయ పరాక్రమ దివస్ వేడుకలు








**తొలి సమయం మహబూబాబాద్ జనవరి23:**
మానుకోట పట్టణంలో ఇండియన్ నేషనల్ ఆర్మీ సుప్రీం కమాండర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి 129వ జయంతి వేడుకలను 23 జనవరి 2026న నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం మానుకోట పట్టణంలో 76 సంవత్సరాల చరిత్ర గల నేతాజీ విగ్రహం వద్ద ఆజాద్ హింద్ ఫౌజ్ జెండాను ప్రముఖ వ్యాపారవేత్త శ్రీరంగం మురళి గారు ఆవిష్కరించి, అందరికీ జాతీయ పరాక్రమ దివస్ శుభాకాంక్షలు తెలిపారు.నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు 22 జనవరి న గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో వివిధ పోటీ పరీక్షలు నిర్వహించగా, 23 జనవరి న జాతీయ పరాక్రమ దివస్ సందర్భంగా స్థానిక ఎస్.వి.ఎం. ఫంక్షన్ హాల్ లో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ప్రముఖ అడ్వకేట్ సౌమిత్రి లక్ష్మణాచార్య గారు విచ్చేసి, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన వీరులను మరువకూడదని, ప్రతి విద్యార్థి ఒక జాన్సీ లక్ష్మీబాయి లా, ఒక భగత్ సింగ్ లా దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. భారత మాత సేవలో ప్రతి ఒక్కరూ పునీతులు కావాలని సందేశమిచ్చారు.నేతాజీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కందుల నాగరాజు గారు మాట్లాడుతూ “మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్రాన్ని ఇస్తాను” అనే నేతాజీ నినాదాన్ని గుర్తుచేస్తూ, వారి స్ఫూర్తితో దేశం కోసం సమయాన్ని ఇవ్వాలని, యువత దేశ సైనికులుగా మారాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థితో నేతాజీ సేవా సమితి యొక్క ప్రతిజ్ఞను చేయించారు.వ్యాసరచన పోటీ మొదటి బహుమతి విజేత గీతాంజలి హై స్కూల్ విద్యార్థిని లాస్య సింగ్,రెండవ బహుమతి గర్ల్స్ పాఠశాల విద్యార్థిని యువశ్రీ & మహర్షి విద్యాలయ విద్యార్థిని శ్రీనిధిమూడవ బహుమతి విజేత శ్రీ చైతన్య బ్రాంచ్1 విద్యార్థిని ఆశ్రిత & ఫాతిమా హై స్కూల్ విద్యార్థిని విష్ణుప్రియ.నేతాజీ ముఖచిత్ర పోటీమొదటి బహుమతి విజేత చాణక్య గీతాంజలి హై స్కూల్,రెండవ బహుమతి విజేత వర్సటైల్ హై స్కూల్ విద్యార్థిని సోఫియా & మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థి వెంకటేష్మూడవ బహుమతి విజేత కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని షాన్వి, శ్రీ పనిని హై స్కూల్ విద్యార్థిని రిహా మెహెక్.క్విజ్ పోటీ మొదటి బహుమతి విజేతలు మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థులు,రెండవ బహుమతి విజేతలు ఏకశిలా ఏంజెల్స్ హై స్కూల్ విద్యార్థులుమూడవ బహుమతి విజేతలు శ్రీ చైతన్య బ్రాంచ్2 విద్యార్థులకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి విశ్రాంత సైనికులు తండ సత్యనారాయణ గారు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి ప్రశంస పత్రం, పాల్గొన్న ప్రతి పాఠశాలకు నేతాజీ గారి ముఖచిత్ర ఫోటో ఫ్రేమ్ ను ప్రధాన వక్త,నేతాజీ సేవా సమితి సభ్యులు అందజేశారు.నేతాజీ సేవా సమితి సభ్యులందరూ కలిసి ప్రధానవక్తకు సమితి యొక్క ఫోటో ఫ్రేమ్ ను జ్ఞాపికగా అందజేశారు.ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి కురియావుల గంగాధర్ గౌడ్, కోశాధికారి వోబ్బిలిశెట్టి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కన్వీనర్ సామ శ్రీనివాస్, ఆకారపు విశ్వనాథం, విశ్రాంత సైనికులు తండ సత్యనారాయణ,నల్ల కిరణ్ గుప్త ,వివి నాగేందర్, రాణా శంకర్, అక్కర మోహన్ రావు, శ్రీరంగం శోభన్ బాబు, యూసుఫ్, రఘు, వెంకటప్పయ్య, జై ప్రకాష్ లోయ, బాలాజీ చౌహన్, చాణక్య, ముఖేష్, 20 పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు మరియు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.